# ముమ్మరంగా తనిఖీలు

## రూ.5.95 కోట్ల నగదు సీజ్

సిటీబ్యూరో, ఏప్రిల్ 5 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికల నియమావళి అమలులో భాగంగా గ్రేటర్ వ్యాప్తంగా ఫ్లయింగ్ స్క్వాడ్స్ విస్తృతంగా తనిఖీలు చేస్తున్నాయి. ఇందులో భాగంగానే ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ.5.95 కోట్ల నగదు సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. గడిచిన 24 గంటల్లో రూ.64.29 లక్షల నగదు, రూ.14,165 ల విలువజేసే ఇతర విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నగదు, ఇతర వస్తువులపై 10 ఫిర్యాదులు రాగా.. వాటిని పరిశీలించి, పరిష్కరించామని తెలిపారు. నలుగురిపై ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేసినట్లు చెప్పారు. 42 లైసెన్స్ ఆయుధాలు డిపాజిట్ చేసినట్లు తెలిపారు.

# ఆసిఫ్‌నగర్‌లో నగదు పట్టివేత

మెహిదీపట్నం, ఏప్రిల్ 5: ద్విచక్ర వాహనంపై నగదు తరలిస్తున్న యువకుడిని ఆసిఫ్‌నగర్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు కలిసి పట్టుకున్నారు. అతడి వద్ద నుంచి రూ.14.97 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. కడప జిల్లాకు చెందిన నాగార్జున శేరిలింగంపల్లిలో ఉంటూ.. జొమాటోలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. గురువారం సాయంత్రం అతడు మల్లేపల్లి మీదుగా ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా.. వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు పట్టుకున్నారు. అతడి వాహనాన్ని తనిఖీ చేయగా.. రూ.14.97 లక్షలు బయటపడ్డాయి. ఆసిఫ్‌నగర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



డబ్బులతో పట్టుబడ్డ నాగార్జున




వివరాలను వెల్లడిస్తున్న రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్

# ఇంజినీరింగ్ చదివి.. మత్తు పదార్థాలు విక్రయం

## పట్టుబడిన యువకుడు..15 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం

బండ్లగూడ, ఏప్రిల్ 5 : మత్తు పదార్థాలకు అలవాటు పడిన ఓ యువకుడు.. అదే మత్తు పదార్థాలను అమ్మి సొమ్ము చేసుకుంటున్నాడు. ఈ ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ వివరాలను వెల్లడించారు. గుంటూరు జిల్లా అమరావతికి చెందిన జయచంద్ (26) ఇంజినీరింగ్ పూర్తి చేసి, బతుకుదెరువు కోసం హైదరాబాద్‌కు వచ్చి అమీర్‌పేటలోని బాలుర హాస్టల్‌లో ఉంటున్నాడు. కొద్ది రోజులు ఓలా కారు నడిపిన జయచంద్.. ఆ తర్వాత విప్రో కంపెనీలో నాన్ ఐటీ కేటగిరిలో ఉద్యోగంలో చేరాడు. చెడు వ్యసనాలకు బానిసైన అతడికి.. ఎండీఎంఏ డ్రగ్‌ను తీసుకునే వ్యక్తి ద్వారా ప్రధాన నిందితుడైన బెంగళూర్‌కు చెందిన సోహన్ శ్రీధర్‌తో పరిచయం ఏర్పడింది. శ్రీధర్ నుంచి జయచంద్ ఎండీఎంఏ డ్రగ్స్ కొనుగోలు చేసి, బస్సులో హైదరాబాద్‌కు తీసుకువచ్చి విక్రయించాడు. ఈ క్రమంలో గత నెల 26వ తేదీన జయచంద్ బెంగళూర్‌లో 20 గ్రాముల ఎండీఎంఏను కొనుగోలు చేసి, అందులోంచి 5 గ్రాముల డ్రగ్స్‌ను వినియోగించి, 15 గ్రాముల అమ్మకానికి ఉంచుకున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు మాదాపూర్ ఎస్ఓటీ డీసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్ఓటీ సిబ్బంది, రాజేంద్రనగర్ ఇన్‌స్పెక్టర్ నాగేంద్రబాబు కలిసి బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సన్‌సిటీలో నివాసముంటున్న జయచంద్ ఇంటిపై శుక్రవారం ఉదయం దాడి చేశారు. ఈ దాడిలో అతడి వద్ద నుంచి 15 గ్రాముల ఎండీఎంఏను స్వాధీనం చేసుకున్నారు.

# అప్పు చెల్లిస్తామని నమ్మించి.. హత్యాయత్నం

## కాళ్లు మొక్కించుకుని వదిలిపెట్టిన వైనం

### హయత్‌నగర్‌లో ఆలస్యంగా వెలుగుచూసిన ఘటన



హయత్‌నగర్, ఏప్రిల్ 5 : తీసుకున్న అప్పును చెల్లిస్తామని రప్పించిన కొందరు వ్యక్తులు.. బాధితుడిని బంధించి హత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం.. యాదాద్రి-భువనగిరి జిల్లాకు చెందిన పోచబోయిన సతీష్ డ్రైవర్. పెద్దఅంబర్‌పేటకు చెందిన జక్కల రమేశ్ రూ. 50 వేలు సతీష్‌కు ఇవ్వాల్సి ఉంది. సతీష్‌కు డబ్బు చెల్లించకుండా రమేశ్ తప్పించుకు తిరుగుతున్నాడు. ఫోన్‌లో మాట్లాడినా పొంతనలేని సమాధానాలు చెబుతూ బెదిరిస్తున్నాడు. ఈ నెల 2వ తేదీన డబ్బులు ఇస్తానంటూ నమ్మించిన రమేశ్.. తన ఆఫీసుకు సతీష్‌ను రప్పించుకున్నాడు. అప్పటికే తన మనుషులతో ఉన్న రమేశ్, పథకం ప్రకారం సతీష్‌ను బంధించి దాడికి పాల్పడ్డారు. చంపి కాలువలో పడేయాల్నా..? మా అందరి కాళ్లు మొక్కి వెళ్లిపోతావా.? అంటూ బెదిరించారు. జరుగుతున్న విషయాన్ని సైతం బాధితుడు తన ఫోన్‌లో చిత్రీకరించాడు. కాళ్లు మొక్కించుకొని విడిచిపెట్టారు. తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందిన బాధితుడు సతీష్ శుక్రవారం కుటుంబ సభ్యులతో కలిసి హయత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సీవరేజ్ పైపులైన్ నిర్మాణం రాంకోఠిలో 30 రోజులు ట్రాఫిక్ ఆంక్షలు

సిటీబ్యూరో, ఏప్రిల్ 5 (నమస్తే తెలంగాణ): రాంకోఠి రోడ్డులో సీవరేజ్ పైపులైన్ నిర్మాణ పనుల నేపథ్యంలో ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఆ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు నగర పోలీస్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. రాంకోఠి రోడ్డులో 450 మీటర్లు, అదేవిధంగా 350 మీటర్ల భూగర్భ పైపులైన్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ నెల 5వ తేదీ నుంచి వచ్చే నెల 5వ తేదీ వరకు 30 రోజుల పాటు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు సీపీ తెలిపారు. ఇందులో భాగంగా రాంకోఠి నుంచి ఈడెన్ గార్డెన్ ఎక్స్ రోడ్డులో వన్‌వే ఉంటుందని, కింగ్‌కోఠి ఎక్స్ రోడ్డు నుంచి రాంకోఠి వయా ఈడెన్ గార్డెన్స్ వైపు ట్రాఫిక్‌ను అనుమతించరని, ఈ ట్రాఫిక్‌ను ఈడెన్ గార్డెన్ ఎక్స్ రోడ్డులో నారాయణగూడ వైపు మళ్లిస్తున్నట్లు తెలిపారు. నారాయణగూడ రోడ్డు నుంచి రాంకోఠి వయా ఈడెన్ గార్డెన్ ఎక్స్ రోడ్డుకు ట్రాఫిక్ అనుమతి ఉండదని, ఈ వాహనాలను కింగ్‌కోఠి ఎక్స్ రోడ్ వైపు మళ్లిస్తున్నట్లు వెల్లడించారు.

# తుక్కుగూడలో నేడు జన జాతర సభ

## సాయంత్రం 4 నుంచి రాత్రి 9 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు

### రాచకొండ సీపీ, తరుణ్‌జోషి

సిటీబ్యూరో, ఏప్రిల్ 5 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం తుక్కుగూడలో నిర్వహిస్తున్న జన జాతర సభ సందర్భంగా సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి తెలిపారు. ఈ సందర్భంగా ఈ సభకు వచ్చే వారంతా తమకు కేటాయించిన పార్కింగ్ స్థలాల్లో వాహనాలను పార్కు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా శ్రీశైలం వైపు నుంచి హైదరాబాద్, హైదరాబాద్ నుంచి శ్రీశైలం వైపు వెళ్లే వాహనదారులు నిర్ణీత సమయంలో రావిరాల గ్రామ కమాన్ వయా ఆగాఖాన్ అకాడమీ, కొంగరకాలన్, తిమ్మాపూర్, రాచులూరు మీదుగా శ్రీశైలం రూట్‌లోకి వెళ్లాలని సూచించారు. అలాగే, శ్రీశైలం నుంచి హైదరాబాద్ వైపు వచ్చే వాహనదారులు.. మహేశ్వరం గ్రామం నుంచి మన్‌సాన్‌పల్లి గ్రామం, నాగారం, పెద్దగోల్కొండ, శంషాబాద్ ఓఆర్ఆర్ లేదా గొల్లపల్లి మీదుగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డుపై తుక్కుగూడ వద్ద ఉన్న ఎగ్జిట్-14ను తాత్కాలికంగా మూసేసి, కేవలం వీఐపీలకు మాత్రమే అనుమతి ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

# లైంగిక దాడికి యత్నం.. కేసు నమోదు

మన్సూరాబాద్, ఏప్రిల్ 5: బాలికపై లైంగికదాడికి యత్నించిన ఓ వ్యక్తిపై ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. నేరేడ్‌మెట్ నివాసి (17)బాలిక తండ్రికి ఇద్దరు భార్యలు. బాలిక తండ్రి ప్రస్తుతం ఎల్బీనగర్‌లో ఉంటున్నాడు. అతడు అనారోగ్యానికి గురి కావడంతో తండ్రిని చూసేందుకు బాధిత బాలిక ఈనెల మూడో తేదీన సోదరుడితో కలిసి ఎల్బీనగర్‌కు వచ్చింది. తండ్రి మద్యం మత్తులో ఉండటంతో.. ఆ బాలిక సవతి తల్లి సూచన మేరకు ఆమె సొదరుడైన హరీశ్ ఇంట్లో పడుకుంది. అర్ధరాత్రి సమయంలో హరీశ్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ.. లైంగిక దాడికి యత్నించాడు. అతడి నుంచి తప్పించుకున్న బాలిక. జరిగిన విషయాన్ని సవతి తల్లికి చెప్పగా.. ఎవరికైనా చెబితే పరిణాలు తీవ్రంగా ఉంటాయని ఆమె హెచ్చరించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

# నగరంలో భారీగా నగదు పట్టివేత



అబిడ్స్, ఏప్రిల్ 5: ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి ఖరీదైన వాహనంలో తరలిస్తున్న రూ.40 లక్షల నగదును సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. రామకృష్ణ థియేటర్ పార్కింగ్‌లో నిలిపి ఉన్న ఎండీవర్ కారులో అక్రమంగా నగదును తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అక్కడికి వెళ్లి.. కారును తనిఖీ చేశారు. అందులో రూ.40 లక్షల నగదు బయటపడింది. కేసు తదుపరి విచారణ నిమిత్తం అబిడ్స్ పోలీసులకు అప్పగించారు.

**ఎంజే మార్కెట్‌లో..:** ఎంజే మార్కెట్ సమీపంలో వాహనాల తనిఖీలు చేపట్టిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు వ్యక్తుల వద్ద నుంచి రూ. 21 లక్షల నగదు పట్టుకున్నారు. ఈ నగదుకు సంబంధించిన ఎలాంటి పత్రాలు లేకపోవడంతో తదుపరి విచారణ నిమిత్తం అబిడ్స్ పోలీసులకు అప్పగించారు.

# ప్రేమ పేరుతో మోసం.. యువకుడి అరెస్టు

మల్కాజిగిరి, ఏప్రిల్ 5: ప్రేమ పేరుతో యువతిని మోసం చేసిన యువకుడిని మల్కాజిగిరి పోలీసులు అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం.. మల్కాజిగిరి ప్రాంతానికి చెందిన యువకుడికి కొద్ది నెలల కిందట ఇన్‌స్టాగ్రామ్‌లో తుకారాంగేట్ ప్రాంతానికి చెందిన యువతితో పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం ప్రేమగా మారి, పెళ్లి వరకు వచ్చింది. ఆనంద్‌బాగ్‌లోని ఓయో లాడ్జికి కూడా వెళ్లారు. యువతి గర్భవతి దాల్చింది. ఈ మధ్య అతడు కనిపించడంలేదు. అతడిని కలిసేందుకు యువతి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో ఆ యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి, యువకుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# ఈవీఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ పక్రియ పూర్తి

మేడ్చల్, ఏప్రిల్ 5 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికల నిర్వహణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేస్తున్నారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకల మేరకు ఈవీఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లాలోని మేడ్చల్, మల్కాజిగిరి, ఉప్పల్, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాలకు సంబంధించిన 2425 పోలింగ్ కేంద్రాలకు గాను ఆన్‌లైన్ ద్వారా ఈవీఎం యంత్రాలను కేటాయించారు. ఈవీఎం ర్యాండమైజేషన్ ప్రక్రియను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టారు. మొదటి ర్యాండమైజేషన్‌కు సంబంధించిన హార్డ్, సాఫ్ట్ కాపీలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎన్నికల అధికారులు అందజేశారు. దీంతో మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ విజయవంతంగా ముగిసింది. ఈ నెల 25న నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో.. ఎన్నికల నిర్వహణ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు ఎన్నికల అధికారులు నిమగ్నమయ్యారు.

## నియోజకవర్గాల వారీగా ..

మేడ్చల్ నియోజకవర్గం పరిధిలో 591 పోలింగ్ కేంద్రాలకు గాను 738 కంట్రోల్ యూనిట్లు, 738 బ్యాలెట్ యూనిట్లు, 827 వీవీప్యాట్లు కేటాయించారు. మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలో 418 పోలింగ్ కేంద్రాలకు 522 కంట్రోల్ యూనిట్లు, 522 బ్యాలెట్ యూనిట్లు, 585 వీవీ ప్యాట్లు, కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలో 417 పోలింగ్ కేంద్రాలకు 521 కంట్రోల్ యూనిట్లు, 521 బ్యాలెట్ యూనిట్లు, 583 వీవీ ప్యాట్లు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో 592 పోలింగ్ కేంద్రాలకు గాను 740 కంట్రోల్ యూనిట్లు, 740 బ్యాలెట్ యూనిట్లు, 828 వీవీ ప్యాట్లు, ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో 407 పోలింగ్ కేంద్రాలు ఉండగా.. 508 కంట్రోల్ యూనిట్లు, 508 బ్యాలెట్ యూనిట్లు, 569 వీవీప్యాట్లను ఆన్‌లైన్‌లో కేటాయించారు. త్వరలోనే రెండో దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు.

# సర్వీస్ హోం నుంచి యువతి అదృశ్యం

వెంగళరావునగర్, ఏప్రిల్ 5: పాలిటెక్నిక్ మూడో సంవత్సరం చదువుతూ సర్వీస్ హోంలో ఆశ్రయం పొందుతున్న యువతి అదృశ్యమైంది. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. మధురానగర్‌లోని స్టేట్‌హోం ఆవరణలో ఉన్న సర్వీస్ హోంలో ఎ.కల్యాణి(19) 2021, సెప్టెంబర్ నుంచి ఆశ్రయం పొందుతున్నది. ఇదే ఆవరణలో ఉన్న దుర్గాబాయి దేశ్‌ముఖ్ గవర్నమెంట్ ఉమెన్స్ టెక్నికల్ ఇనిస్టిట్యూట్‌లో పాలిటెక్నిక్ మూడో సంవత్సరం చదువుతున్నది. బుధవారం సర్వీస్ హోం హాస్టల్ నుంచి కల్యాణి కనిపించకుండా పోయింది. కల్యాణి ఆచూకీ కోసం పరిసర ప్రాంతాల్లో వెతికినా కనిపించకపోవడంతో సర్వీస్ హోం ఇన్‌చార్జీ అమరావతి మధురానగర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పెండ్లి ఇష్టం లేక..

దుండిగల్, ఏప్రిల్ 5: పెండ్లి ఇష్టం లేని ఓ యువతి ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లి పోయింది. ఈ ఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. గాజులరామారం డివిజన్ పరిధిలోని దేవేందర్‌నగర్‌కు చెందిన అంజలి(20) చదువుమానేసి ఇంటి వద్దనే ఉంటున్నది. ఇటీవల ఆ యవతికి వివాహం కుదిరింది. అయితే, ప్రీ వెడ్డింగ్ షూటింగ్‌లో యువతీ యువకుడి మధ్య విభేదాలు చోటు చేసుకున్నాయి. సదరు యువకుడిని పెళ్లి చేసుకోవడం తనకు ఇష్టం లేదని కుటుంబ సభ్యులకు తెలిపింది. గురువారం రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసిన అంజలి.. నిద్రకు ఉపక్రమించింది. శుక్రవారం ఉదయం 5 గంటల సమయంలో కుటుంబసభ్యులు నిద్ర నుంచి మేల్కొని చూడగా అంజలి కనిపించలేదు. పలు చోట్ల వెతికినా ఆమె ఆచూకీ లభించలేదు. అంజలి సోదరి మౌనిక ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భవనం పైనుంచి పడి కూలీ మృతి

కొండాపూర్, ఏప్రిల్ 5 : ప్రమాదవశాత్తు నిర్మాణంలో ఉన్న భవనం పైనుంచి పడి ఓ కూలీ మృతి చెందాడు. ఈ ఘటన శుక్రవారం చందానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. గుల్‌మోహర్ పార్కు సమీపంలో కెండ్యూర్ సంస్థ నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవన పనుల్లో వెస్టు బెంగాల్‌కు చెందిన కైరుల్ మియా (34) కూలీగా పనిచేస్తున్నాడు. అతడు 30వ అంతస్తులో పనులు చేస్తూ.. ప్రమాదవశాత్తు కిందపడిపోయాడు. తీవ్ర గాయాలతో అతడు ప్రమాద స్థలంలోనే మరణించాడు. చందానగర్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

## కార్మికుల సేఫ్టీ గాలికొదిలేసిన కెండ్యూర్

కెండ్యూర్ నిర్మాణ సంస్థ కార్మికుల రక్షణ చర్యలను గాలికొదిలేసిందని అక్కడ పనిచేస్తున్న కార్మికులు వాపోయారు. 50 అంతస్తులతో భవనాలను నిర్మిస్తున్నప్పటికీ, కార్మికులకు అవసరమైన రక్షణ చర్యలు చేపట్టకుండా పనులు చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో భాగంగానే శుక్రవారం ఓ ప్రాణం పోయిందని ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న చందానగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కార్మికులకు నచ్చజెప్పి శాంతింపజేశారు. ప్రమాదంలో మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి సంస్థ అండగా నిలుస్తుందని యాజమాన్యం హామీ ఇవ్వడంతో కార్మికులు ఆందోళన విరమించారు. ఇకనైనా రక్షణ చర్యలు చేపట్టాలని కార్మికులు డిమాండ్ చేశారు.

# పెళ్లి చేసుకుంటానని.. యువతిపై లైంగిక దాడి

## కేసుతో ప్రమేయమున్న ముగ్గురిపై కేసు

మన్సూరాబాద్, ఏప్రిల్ 5: పెళ్లి జరిగిన విషయాన్ని దాచిపెట్టి.. మాయమాటలతో ఓ యువతిని ప్రేమలోకి దించాడు. ప్రేమిస్తున్నాను.. పెళ్లి చేసుకుంటానంటూ నమ్మించి లైంగికదాడికి పాల్పడ్డాడు. సదరు వ్యక్తి మోసాన్ని ఆలస్యంగా తెలుసుకున్న బాధిత యువతి ఎల్బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. పోలీసులు, బాధితురాలి కథనం ప్రకారం.. బైరామల్‌గూడకు చెందిన యువతి (28) ప్రైవేటు ఉద్యోగి. నరేశ్‌రెడ్డి (32) ఫిల్మ్ సిటీలో ఉద్యోగం చేస్తున్నాడు. వీరిద్దరూ ఒకే సంస్థలో పని చేయడంతో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారింది. ప్రేమిస్తున్నాను.. పెళ్లి చేసుకుంటానంటూ యువతిని నమ్మించి, ఆరు నెలల కిందట ఎల్బీనగర్‌లో ఓ ఇల్లు అద్దెకు తీసుకుని ఆమెను అందులో ఉంచాడు. ఈ సమయంలో పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. నెలలు గడుస్తున్నప్పటికీ పెళ్లి వాయిదా వేస్తున్నాడు. పెళ్లి చేసుకోవాలని ఆమె గట్టిగా ఒత్తిడి చేయడంతో రూమ్‌కు రావడం మానేశాడు. అతడి నిజస్వరూపం తెలుసుకుంది. నరేశ్‌రెడ్డికి పెళ్లి అయ్యిందని, ప్రస్తుతం అతడు భార్యతో కలిసి చింతలకుంటలో ఉంటున్న విషయం తెలుసుకుంది. దీంతో బాధిత యువతి అతడి ఇంటికి వెళ్లింది. నరేశ్‌రెడ్డితో పాటు ఆయన భార్య, మరో వ్యక్తి రాజేశ్‌రెడ్డి కలిసి ఆమె పట్ల అసభ్య పదజాలం, కులం పేరుతో దూషణకు పాల్పడ్డారు. తనను మోసం చేశాడని గ్రహించిన సదరు యువతి ఎల్బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. యువతి ఫిర్యాదు మేరకు నరేశ్‌రెడ్డితో పాటు అతడి భార్యపై, మరోవ్యక్తి రాజేశ్‌రెడ్డిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.


## నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PACKERS & MOVERS**

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-328107

**PEST CONTROL**

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-328116

**TOURS & TRAVELS**

★18/05 - 8 జ్యోతిర్లింగాలు, 4 ద్వారకలు, సముద్రంలో శివలింగాలు 13 రో॥, 22 యా॥; ★08/06 - రామేశ్వరం, అరుణాచలం 22 యా॥, 10 రో॥; ★26/06 - ఢిల్లీ, హరిద్వార్, బద్రీ, కేదార్ 14 రో॥; ★07/09 - కాశీ, నేపాల్, ముక్తినాథ్; ★25/01/2025 - గిరిజాదేవి, బైద్యనాథ్, కలకత్తా, గంగాసాగర్, గౌహతి కామాఖ్య. మీకు కావలసిన యాత్రలకు సంప్ర॥ భాస్కరరావు, 9848486847. NT-319796

**MEANS OLD AGE HOME**

★వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు. ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311865

**FINANCIAL SERVICES**

★With / Without Income Proof & Building Permission Plan. Plot / House Purchase / Constn. / Mortgage / Takeover & Topup / NRI / Existing Industry with Latest 1 Yr. Registered Documents & without Old Link Documents can be processed. Ultimate Finsers. Ph: 9246578746. NT-313899

**PLOT FOR SALE**

★రామోజీ ఫిల్మ్‌సిటీ దగ్గర, అబ్దుల్లాపూర్‌మెట్ X రోడ్, కావాడిపల్లి రోడ్‌లో HMDA లేఔట్ All Devps., Gated Community వెంచర్, ఇప్పుడే ఇల్లు కట్టుకోవచ్చు. బ్యాంక్ లోన్. సంప్ర: 7095344396. NT-319999

★HMDA Approved Affordable Plots for Sale Near AIIMS, Bibi Nagar, 160 to 200 Sq.yds. Contact: 6300623310, 6302061711. NT-716

★Shamirpet, Medchal Dist., 194 Sq.Yards Plot for Sale: Akshita Inspiring Edge, Plot No. 44, HMDA fully Developed Layout. Ph: 9703544199. NT-327976

★శ్రీశైలం హైవేలో 12 ఎకరాలు DTCP లేఅవుట్ LP No. వచ్చింది మార్కెటింగ్‌కు ఇవ్వబడును. అడ్వాన్స్ రూ॥లు కంపల్సరీ ఉంటుంది. 9177619716. NT-328320

★ఇప్పుడే ఇల్లు కట్టుకుని ఉండే విధంగా లేదా రెంటుకు ఇచ్చుకునే అవకాశం All Devps.తో, బ్యాంకు లోన్‌తో, తక్కువ ధరలో ప్లాట్లు కలవు. ఉగాది పర్వదినం సందర్భంగా మొదటి 5 మందికి Kg. వెండి ఉచితం. సంప్ర: 6309771255. NT-328115

★బీబీనగర్ to అనంతారం, కీసర & ECIL 100 ఫీట్ రోడ్‌కు LRSతో రెసిడెన్షియల్ ప్లాట్లు నియర్ AIIMS & RRR గ॥ కే॥ 4,000/- మాత్రమే. స్వా॥రి॥: 9032677876. NT-320389

**PLOT FOR SALE**

★హైదరాబాద్‌కు అతి చేరువలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న NH-65, విజయవాడ హైవేకి ఆనుకొని 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ మెగా వెంచర్, ఆల్ డెవలప్‌మెంట్స్, Ready to Construction, Bank Loan Available. Ph: 9059616468, L.B.Nagar to 35 Km. only Site. NT-327981

★GBR గ్రూప్ వారి ఇబ్రహీంపట్నం టౌన్ 100 Ft. రోడ్ ఫేసింగ్, HMDA, RERA అప్రూవల్ కలిగిన విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. BDL, NSG, Cluster Park, BEL కంపెనీల దగ్గరలో All developmentsతో Bank Loan కలదు. Cell: 7075596445. NT-327979

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-311878

**HMDA PLOTS**

★వరంగల్ హైవే భువనగిరిలో HMDA & RERA Rs. 14,000/-, వంగపల్లిలో DTCP Resorts సౌకర్యంతో Rs. 11,000/-, జనగాంలో DTCP 6,000/-. స్పాట్ రిజిస్ట్రేషన్. 8464919899. NT-340401

**HMDA & RERA PLOTS**

★3-5 సంవత్సరాలలో Future City బీబీనగర్‌లో 200 ఎ॥ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456. NT-320386

**FARM PLOTS FOR SALE**

★GBR గ్రూప్ వారి అద్భుతమైన ఆఫర్: కే॥ 6,999/- VIJ హైవే రామోజీ ఫిలింసిటీ దగ్గరలో L.B.నగర్ నుండి 28 కి.మీ.లో సైట్ కలదు. గే॥ఆ॥డె॥ విత్ ఫ్రూట్స్ ప్లాంటేషన్ (17 రకాలు). Ph: 9989032598. NT-319748

**PLOT FOR BUY/SALE**

★పెద్దఅంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్టు, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణి కాలనీలో ప్లాట్లు కొనబడును/అమ్మబడును. No Brokers. 9553973999/6303049720. NT-311971

**PLOTS AND HOUSES FOR SALE**

★*Plots and Houses for Sale*. Location: Nagi Reddy Colony, Kistamma Enclave, Alwal, Hyd. *8328121841*. NT-327880

**కమర్షియల్ ప్రాపర్టీ SALE**

★ABIDS Surylok Complex, 600 Sft. N/F, Ground Floor Shop for Sale. Suitable: Showroom, Office, Stationary & Beauty Parlour etc. Parking for Staff, Client's: 9849039094. NT-311822

**FLAT FOR SALE**

★Ready to move: 3BHK Flats for Sale, 1900 Sft. @ Medipally Near Warangal Highway. Contact: 6300623310, 6302061711. NT-717

★Ready to move: 2/3 BHK 1065 to 1435 Sft. Flats @ Ameenpur, Chanda Nagar, Gated community, All Modern Amenities. Ph: 7411588999. NT-311883

★Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477. NT-327956

★Luxury 2BHK Flats upto 1000 Sft. all Amenities. Sri Balaji Nilayam, Near Srikara Hospital, Peerzadiguda. 9848011755 / 9912211755. NT-319480

**FLAT FOR SALE**

★Saleem Nagar Deluxe Furnished Flat for Sale in 1st Floor also 2 Deluxe Flats in Fifth Floor. Cont: 9247531835. NT-319481

**HOUSE FOR SALE OR RENT**

★Independent House for Sale and Rent with All Eminities at Banjara Hills. Contact: 9000755155, 7013188948. NT-327876

**HOUSE FOR SALE**

★పఠాన్ చెరువు దగ్గర ఇంద్రేశంలో 144 చ॥గ॥లో రెడీ టూ ఆక్యుపై, 2BHK ఇండిపెండెంట్, కొత్త ఇల్లు అమ్మకమునకు కలదు (ఖరీదు 92 లక్షలు). 9390024158, 9381562113. NT-328317

**WANTED**

jobs Apply Now!

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ ఉప్పల్ నందు మార్కెటింగ్ చేయుటకు టీమ్ లీడర్స్ / ఎగ్జిక్యూటివ్స్ / టెలికాలర్స్ అర్జెంటుగా కావలెను. మంచి కమీషన్ & ఇన్సెంటివ్స్ కలవు. 7702282121 / 9966411131. NT-328117

★Anwarul Uloom College of Engineering and Technology Applications are invited for the Post of Professors, Associate Professors, Assistant Professors in CSE, EEE, Mechanical, Mathematics, Physics, Chemistry and English. Note: Qualifications and Salary as per UGC/AICTE Norms. Also Required Computer Programmers. Send your Resumes to Email Id: 40.AUUCET@gmail.com NT-769

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లీట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు రూ. 25,000/- సంపాదించండి!! +91 9324912075కి కాల్ చేయండి. NT-00230

★శ్రీశైలం హైవే 150 ఎకరాల గేటెడ్ కమ్యూనిటీ ఫాంల్యాండ్స్, IND House వెంచర్ కొరకు ''50 మంది మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను''. ఫిక్స్‌డ్ జీతం: 20-25 వేలు + హాస్టల్ వసతి + కమీషన్స్ + గిఫ్ట్స్ + అవార్డ్స్. Age: 25-35 yrs., బైక్ తప్పనిసరి. సంప్ర: సంస్కృత ఇన్‌ఫ్రా. Ph: 9858461234, 9858361234. NT-2330

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి మార్కెటింగ్ చేయుటకు Executives (M) Insurance Agents, రిటైర్డ్ ఎంప్లాయిస్, హౌస్‌వైఫ్స్ Any Business Persons, Students, Agents (పార్ట్ /ఫుల్ టైమ్) కావలెను. Fixed Salaries, Commissions, Incentives & Foreign Trips. Ph: 7355469999 / 8143111155. NT-1215

★Hiring Software Engineers, Freshers. Domain: AWS Devops, Java (Location: Hyd.). Any Graduation (2013 to 2024 ). Ph: 9666022924. NT-311881

**WANTED**

★Wanted Surveyors. It is not Marketing. Male / Female. Cont: 9492668282. NT-327987

★Wanted Agents, Associates Franchise throughout Telangana for Abroad Medical College Admission. 8881116865 / 8881115253. NT-311882-All

**LEASE**

★G+3 (8000 Sft.) Commercial Building for Lease for Colleges and Coaching Centers (Existing College Running), Nagarjuna Nagar, Kamma Sangham Road, Ameerpet-73. Contact: 9866079219. NT-319780

**CHANGE OF NAME**

★I, KAVITARANI BALRAM, W/o. Deepak Singh Thakur, R/o. 24-119, Kakatiya Nagar, Road No. 4, Ramachandrapuram, Sangareddy. My Name Changed as KAVITHA THAKUR for all future purpose. NT-328323

★I, HYMAVATHI MUNAGALA, D/o. Munagala Purushothama Chary, Aged about 42 yrs., Occ: House wife, R/o. Plot No. 151 (North Part), Road No. 1, Dwaraka Nagar, Hasthinapuram, A.R. Colony, Karmanghat, K.V. Ranga Reddy Dist., Telangana State-500 079, have Changed My Daughter's Name, i.e., PERIMALLA DHANYATHA ABHISHEK whose Date of Birth is 23-06-2017, vide her Birth Certificate, to Srimaha Lakshmi Munagala, D/o. Hymavathi Munagala for all future purposes. NT-340408

★I, POLU ASHWINI, W/o. Polu Suresh, R/o. 4-68, Thotapally, Husnabad, Siddipet, TS. We Changed My Daughter's Name from POLU DHRUVITHA to POLU PARNITHA. NT-328966

★నేను శ్రీమతి నేహా వ్యాస్, భర్త: నరేంద్ర వ్యాస్, నా పాఠశాల రికార్డుల ప్రకారం నా పేరు కుమారి ప్రీతి లాబే అని మరియు నరేంద్ర వ్యాస్‌తో వివాహం జరిగిన తరువాత శ్రీమతి నేహా వ్యాస్‌గా మార్చబడినదని దీని ద్వారా తెలియజేస్తున్నాను. NT-00074

★I, BUALA CHRISTINA MADHURAPAKA, D/o. Uday Kumar Naidu Madhurapaka Ram Moorty, R/o. F.No. 410, 4th Floor, Classic Elegant Apt., Kachiguda, Hyderabad. My Name Changed as BEULAH CHRISTINA NAIDU MADHURAPAKA for all future purpose. NT-328322

★I, MANGILIPALLY JYOTHIRMAI, W/o. Mangilipally Kranthi Charan, R/o. H.No. 2-98/1, Flat No. 102, Abhiteja Enclave Apts., Sai Nagar Colony, Chaitanyapuri, Ranga Reddy District, T.S-500 060. I have Change My Name from KVLD JYOTHIRMAYEE to MANGILIPALLY JYOTHIRMAI, W/o. Mangilipally Kranthi charan for all purposes. NT-340409

**LOST**

★I, INDU KUMARI PENKEY, D/o. P.Kumar Swamy, Lost My Original Passport No. J7162468 in Neredmet PS premises while travelling to My home Moula Ali. If anyone found, plz. Call: 9000655816. NT-327879

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- ప్రతి అదనపు లైనుకు రూ.75/-

| | | | |
|---|---|---|---|
| : 9182777202 | : 9182777126 | : 9182777805 | |
| ECIL: 9182777125 | : 9182777806 | : 9182777204 | |
| | L.B.నగర్: 9182777209 | : 9182777205 | |